అంటే ఫరిస్తా రూపంలో స్థితులై ఉండండి. తతత్వం యొక్క వరదానిగా అవ్వండి. దీనినే సహజపురుషార్థం అని అంటారు. భిన్న,భిన్న పరిస్థితులలో ఏమి చేయము, ఎలా చేయము...... ఇలా శ్రమ చేస్తూ పరిస్థితి పెద్దదిగా మరియు మీరు చిన్నవారిగా అయిపోతున్నారు. పరిస్థితి శక్తిశాలిగా మరియు మీరు బలహీనంగా అయిపోతున్నారు. ఏ పరిస్థితిలో అయినా ప్రకృతి ఆధారంగా ఏదైనా పరిస్థితి వచ్చినా, మీ తనువు యొక్క సంబంధంతో ఏదైనా పరిస్థితి వచ్చినా,లౌకిక, అలౌకిక సంబంధం ఆధారంగా ఏదైనా పరిస్థితి వచ్చినా, మీ యొక్క లేదా ఇతరుల యొక్క సంస్కారాల ఆధారంగా ఏదైనా పరిస్థితి వచ్చినా, సర్వ పరిస్థితులలో ఎందుకు, ఏమిటి అనే దానికి ఒకే సమాధానం - ఎగిరేపక్షిగా అవ్వండి అప్పుడు పరిస్థితి క్రింద ఉండిపోతుంది, మీరు ఉన్నతంగా ఉంటారు. పై నుండి చూసినప్పుడు క్రింద ఉన్న వస్తువు ఎంత పెద్దది అయినా చిన్నదిగానే కనిపిస్తుంది అందువలన సర్వ పరిస్థితులను సహజంగా దాటే సహజమైన మార్గం - ఫరిస్తా అవ్వండి, ఎగిరేపక్షిగా అవ్వండి. కనుక సహజ పురుషార్థం ఏమిటో అర్థమైందా! ఇది నా స్వభావం, సంస్కారం,బంధన అంటున్నారు మరజీవ అయిన తర్వాత కూడా ఈ నాది అనే బంధనను సమాప్తి చేయలేదా? ఫరిస్తా యొక్క భాష నాది, నాది అని కాదు.ఫరిస్తా అంటే నాది అనే దాని నుండి నీది అయిపోతుంది. నాది, నాది అనేది నరకవాసీగా చేస్తుంది మరియు నీది నీది అనేది సింహాసనాధికారిగా చేస్తుంది కనుక ఫరిస్తాగా అవ్వటం అంటే నాది, నాది అనే బంధన నుండి ముక్తులుగా అవ్వటం. అలౌకిక జీవితంలో కూడా నాకు ఒక్క బాబా తప్ప మరెవ్వరు లేరు. ఈవిధమైన ఫరిస్తాగా అయ్యారా? మహారాష్ట్ర వారు ఏవిధంగా అవుతారు? ఫరిస్తాగా అవ్వటం వస్తుంది కదా? అన్ని సమస్యలకు ఒకే సమాధానం స్మృతి ఉంచుకోవాలి - ఎగిరేపక్షిగా అవ్వాలి మరియు తయారుచేయాలి. అర్థమైందా!

ఈవిధంగా బాబా సమానంగా అవ్యక్త రూపధారి ఫరిస్తా స్వరూపులకు, నాకు ఒక్క శివబాబా తప్ప మరెవ్వరు లేరు అనే స్మృతిలో ఉండేవారికి, ఈవిధమైన అతీతము మరియు ప్రియమైన స్థితిలో ఉండేవారికి, సదా కర్మేంద్రియాజీత్‌గా, కర్మయోగి, కర్మాతీతస్థితి యొక్క అభ్యాసంలో ఉండేవారికి, సదా బంధనముక్తులుగా అయ్యి సేవ యొక్క సంబంధంలో ఉండేవారికి, ఈవిధంగా బాబా సమానంగా తతత్వం యొక్క వరదాని పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## ప్రతి ఒక్క బ్రాహ్మణాత్మ - చైతన్య నక్షత్ర మండలానికి అలంకరణ......19-10-81

జ్ఞానసూర్యుడు, జ్ఞానచంద్రుడు అవ్యక్త బాప్‌దాదా జ్ఞానసితారలతో మాట్లాడుతున్నారు - ఈరోజు జ్ఞానసూర్యుడు, జ్ఞానచంద్రుడు తన యొక్క నక్షత్రమండలాన్ని చూడడానికి వచ్చారు. సితారల మధ్యకి జ్ఞానసూర్యుడు, జ్ఞానచంద్రుడు ఇద్దరు వెనువెంట వచ్చారు. సాకారసృష్టిలో సూర్యుడు, చంద్రుడు మరియు సితారలు కలిసి ఉండవు కానీ ఇక్కడ చైతన్య సితారలు, సూర్యుడు, చంద్రుడు వెనువెంట ఉన్నారు. ఇది సితారల యొక్క అలౌకిక సంఘటన కనుక ఈరోజు బాప్‌దాదా రకరకాలైన సితారలను చూస్తున్నారు. ప్రతి సితారలో ఎవరి విశేషత వారికి ఉంది. చిన్న, చిన్న

Created by Universal Document Converter

సితారలు కూడా ఈ నక్షత్రమండలాన్ని చాలా మంచి శోభాయమానంగా తయారుచేస్తున్నాయి. పెద్దవి పెద్దవే కానీ చిన్న సితారల యొక్క మెరుపు ద్వారా సంఘటన యొక్క శోభ పెరుగుతుంది. ప్రతి ఒక్క సితార ఎంతో అవసరం అని బాబా ఇదే విషయాన్ని చూసి చాలా సంతోషిస్తున్నారు. చాలా చిన్న సితార కూడా చాలా అవసరం. మహత్వ పూర్వకమైన కార్యం చేసేవారు కనుక ఈరోజు బాప్‌దాదా ప్రతి ఒక్కరి యొక్క గొప్పతనాన్ని చూస్తున్నారు.ఏవిధంగా అయితే హద్దు యొక్క కుటుంబంలో తల్లి, తండ్రి ప్రతి బిడ్డ యొక్క గుణాలు, కర్తవ్యం, నడవడిక గురించే మాట్లాడుకుంటారు కదా అదేవిధంగా బేహద్ తల్లి,తండ్రి అయిన జ్ఞానసూర్యుడు, జ్ఞానచంద్రుడు బేహద్ పరివారం యొక్క, సితారలందరి యొక్క విశేషతల గురించి మాట్లాడుకుంటున్నారు. బ్రహ్మాబాబా అంటే చంద్రుడు ఈరోజు నలువైపుల విశ్వం యొక్క కోనకోనలో మెరుస్తున్న తన యొక్క సితారలను చూసి సంతోషం యొక్క ఊయలలో విశేషంగా ఊగుతున్నారు. జ్ఞానసూర్యుడైన బాబాకి ప్రతి ఒక్క సితార అవసరం మరియు సితారల యొక్క విశేషతలు వినిపిస్తూ ఎంత హర్షితం అవుతున్నారంటే నన్ను అడగవద్దు అంటున్నారు. ఆ సమయం యొక్క చిత్రం బుద్ధియోగం ద్వారా తీయగలుగు తున్నారా! సాకారంలో ఎవరైతే అనుభవం చేసుకున్నారో వారికి మంచిగా తెలుస్తుంది. ముఖం ఎదురుగా వచ్చింది కదా? ఏమి కనిపిస్తుంది? నయనాలలో ముత్యాలు మెరిసేంతగా హర్షితం అవుతున్నారు. ఈరోజు రత్నాల వ్యాపారి వలె తన రత్నాల యొక్క మహిమ చేస్తున్నారు. మాకు ఏ మహిమ జరిగిందో అని మీరు అనుకుంటున్నారు కదా! మీ మహానత యొక్క మహిమ తెలుసా?

అందరికీ విశేషంగా ఒక విషయం యొక్క విశేషత లేదా మహానత చాలా స్పష్టంగా ఉంటుంది. మహారథులైనా లేదా కాలిబలంవారైనా, చిన్న సితారలైనా లేదా పెద్ద సితారలైనా కానీ అందరికీ బాబాని తెలుసుకునే విశేషత మరియు బాబా వారిగా అయ్యే విశేషత ఉంది కదా! గొప్ప గొప్ప శాస్త్రాల యొక్క అథార్టీ ఉన్నవారు, పెద్ద, పెద్ద వినాశీ టైటిల్స్ యొక్క అథార్టీ ఉన్నవారు కూడా బాబాని తెలుసుకోలేదు కానీ మీరందరు తెలుసుకున్నారు. వారు ఇంత వరకు ఆహ్వానం చేస్తూనే ఉన్నారు. శాస్త్రవాదులైతే ఇప్పటి వరకు లెక్క పెడుతూనే ఉన్నారు. విజ్ఞానులు తమ యొక్క ఆవిష్కరణలలో ఎంతగా బిజీ అయిపోయా రంటే వారికి బాబా యొక్క విషయాలు వినడానికి, అర్థం చేసుకోవడానికి ఖాళీయే లేదు. తమ యొక్క కార్యంలోనే నిమగ్నమై ఉన్నారు. ధర్మనేతలు తమ యొక్క ధర్మం ఎక్కడ ప్రాయ:లోపం అయిపోతుందో అని ధర్మాన్ని సంభాళించుకోవడంలోనే నిమగ్నమై ఉన్నారు. ఇలా ఎవరి విషయాలలో వారు బిజీగా ఉన్నారు కానీ మీరు ఆహ్వానించడానికి బదులు కలయిక జరుపుకుంటున్నారు. ఈ విశేషత, మహానత అందరికీ ఉంది. మాలో ఏ విశేషత లేదు, మాలో ఏ గుణం లేదు అని భావించడంలేదు కదా! గుణసాగరుడైన బాబాకి పిల్లలుగా అవ్వటం అంటే గుణవంతులుగా అవ్వటం కనుక ప్రతి ఒక్కరిలో ఏదోక గుణం యొక్క విశేషత ఉంటుంది మరియు బాబా ఆ విశేషతనే చూస్తారు. బాబాకి తెలుసు - రాజ్యపరివారంలో ప్రతి వ్యక్తికి ఎంత సంపన్నత ఉంటుందంటే వారు బికారీగా అవ్వరు అదేవిధంగా గుణసాగరుడైన బాబా యొక్క పిల్లలు ఏ గుణం లేదా విశేషత లేనివారిగా ఎవరూ పిలవబడరు కనుక అందరూ గుణవంతులు, మహానాత్మలు, విశేషాత్మలు, చైతన్య నక్షత్ర మండలం యొక్క అలంకరణ. మీరందరు ఎవరో అర్థమైందా? నిర్బల ఆత్మలు కాదు, శక్తిశాలి ఆత్మలు. మాస్టర్ సర్వశక్తివాన్ ఆత్మలు.


Created by Universal Document Converter

ఇటువంటి ఆత్మిక నషా సదా ఉంటుందా? ఆత్మీయతలో అభిమానం ఉండదు, స్వమానం ఉంటుంది. స్వమానం అంటే స్వ అంటే ఆత్మ యొక్క గౌరవం. స్వమానం మరియు అభిమానంలో తేడా ఉంది. సదా స్వమానం యొక్క సీట్‌పై సెట్ అయ్యి ఉండండి.అభిమానం యొక్క సీట్‌ని వదిలేయండి. అభిమానం యొక్క సీట్ పై పైకి చాలా అలంకరించి కనపడుతుంది. చూడడానికి విశ్రాంతినిచ్చేదిగా, మనస్సుకి ఇష్టమైనదిగా ఉంటుంది కానీ లోపల ముళ్ళు యొక్క సీట్‌గా ఉంటుంది. ఈ అభిమానం యొక్క సీట్ ఎలాంటిదంటే ఒకరినొకరు చూసి మాకు కూడా కావాలి అని అనుకుంటారు. ఫలానా ఫలానా వారు అనుభవం చేసుకున్నారు మేమెందుకు చేసుకోకూడదు అనుకుంటారు. వదలలేరు, కూర్చున్నప్పుడు మాత్రం ముళ్ళులాగానే అనిపిస్తుంది. కనుక ఇలా పైకి కనిపించే, మోసం చేసే అభిమానం యొక్క సీట్‌పై కూర్చోవడానికి ఎప్పుడు ప్రయత్నం చేయకండి. స్వమానం యొక్క సీట్‌పై సదా సుఖీగా, సదా శ్రేష్టంగా, సదా సర్వప్రాప్తి స్వరూపంగా అనుభవం చేసుకోండి. బాబాని తెలుసుకున్నారు, కలుసుకుంటున్నారు మీ యొక్క ఈ విశేషతను స్మృతిలో ఉంచుకుని సదా సంతోషంలో ఉండండి. చంద్రుడు సితారలను చూసి సంతోషిస్తున్నారు అని చెప్పాను కదా! అదేవిధంగా మీరు బాబాని అనుసరించండి.

ఈవిధంగా స్వమానం యొక్క సీట్‌పై స్థితులై ఉండేవారికి, సదా తమని తాము విశేషాత్మగా భావించి విశేషత ద్వారా ఇతరులను కూడా విశేషాత్మగా చేసేవారికి, చంద్రుడు మరియు సూర్యుడిని సదా అనుసరించేవారికి, నమ్మకధారి, ఆజ్ఞాకారి, సుపుత్రులైన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సత్యమైన ప్రేయసి యొక్క గుర్తులు ..... 24-10-81

ఆత్మిక ప్రియుడైన శివబాబా తన యొక్క సత్యమైన ఆత్మిక ప్రేయసిలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాబా ఎక్కడికి వచ్చారు మరియు ఎవరిని కలుసుకునేటందుకు వచ్చారు? తెలుసా? విశేషంగా ఏ రూపంలో కలుసుకునేటందుకు వచ్చారు? బాబా యొక్క రూపం ఎలాంటిదో పిల్లల యొక్క రూపం కూడా అలాంటిదే. ఈరోజు బాబా ఏ రూపంలో కలుసుకునేటందుకు వచ్చారో తెలుసా? పరమాత్మకి అనేక రూపాలు ఉంటాయి అని పొరపాటుగా చెప్పారు, ఇది సత్యమా లేక అసత్యమా? ఈ సమయంలో బాబా అనేక సంబంధాలతో, అనేక రూపాలతో కలుసుకుంటున్నారు. ఒకరికే అనేక రూపాలు ఉన్నాయి. సంబంధం ఆధారంగా లేదా కర్తవ్యం ఆధారంగా ప్రత్యక్షంలోకి వస్తున్నారు కదా! అంటే భక్తులు కూడా నిజమే చెప్పారు కదా! ఈ రోజు బాబా ఏ రూపంలో కలుసుకునేటందుకు వచ్చారు మరియు ఎక్కడ కలుసుకుంటున్నారు? ఈరోజు మురళీలో ఉదయం ఏ సంబంధం గురించి విన్నారు. బాబా ఎవరు మరియు మీరు ఎవరు. ఈ రోజు ఆత్మిక ప్రియుడు ఆత్మిక ప్రేయసిలను కలుసుకునేటందుకు వచ్చారు. ఎక్కడ కలుసుకోవడానికి వచ్చారు? కలుసుకోవడానికి అన్నింటికంటే ప్రియమైన స్థానం ఏమిటి? ఆత్మిక ప్రియుడు ఆత్మిక ప్రేయసీలైన మిమ్మల్ని ఆది సమయంలో ఎక్కడికి తీసుకువెళ్ళేవారు స్మృతి ఉందా? (సాగరానికి తీసుకువెళ్ళేవారు) కనుక ఈరోజు కూడా సర్వఖనాలతో మరియు గుణాలతో సంపన్నం అయిన సాగరుని ఒడ్డున మరియు ఉన్నతస్థితి అనే పర్వతం పై, శీతలత యొక్క వెన్నెలలో ఆత్మిక ప్రియుడు, ఆత్మిక ప్రేయసిలను కలుసుకుంటున్నారు. సాగరం అంటే సంపన్నత యొక్క సాగరం మరియు పర్వతం

Created by Universal Document Converter